### 'దళితబంధు'ను అమలు చేయాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 24: కేసీఆర్ ప్రభుత్వం దళిత సంక్షేమం కోసం అమలు చేసిన దళితబంధు పథకాన్ని అమలు చేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాసర్ల రాజ్‌కుమార్(తిమోతి) అన్నారు. ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహాగర్జన సభ కరపత్రాలను శనివారం గోదావరిఖనిలో ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న మోదీ ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందన్నారు.

### మహాగర్జనను విజయవంతం చేయండి

గోదావరిఖని, ఫిబ్రవరి 24: ఈనెల 29న జరిగే మాదిగ మహాగర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మహాగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా శ్రీ కొమిరి మతమత W/o. రాయమల్లు Age:38, గృహిణి ఇ.నెం.6-40/21 (6-40/25) జి.డి.నగర్ కన్నాల (మం॥) పాలకుర్తి (జి॥) పెద్దపల్లి ఘన్ శ్యాందాస్‌నగర్, H/o. కన్నాల గ్రామము కోడ్ నెం.2008011 గ్రామ కంకంలోనిలోని జి.డి.నగర్ లొకాలిటిలోని ఆర్.సి.సి. కప్పు గల ఇంటి నెం. 6-40/25 (Assessment No. 1721) లోని విస్తీర్ణము 199.00 చదరపు గజములు సరియగు 166.38 చదరపు మీటర్ల స్థలములో 608.56 చదరపు అడుగుల ఆర్.సి.సి. రేకుల కప్పు గల ఇల్లు మరియు 50-31 చదరపు అడుగుల ఆర్.సి.సి. రేకుల కప్పు గల టాయిలెట్స్ నిర్మాణములు కలిగిన ఇంటికి ప్లాన్ జతపరచిన ప్రకారం హద్దులు

తూర్పు : సి.సి.రోడ్డు
పడమర : పల్లపు నర్సయ్య గారి ఇల్లు
ఉత్తరం : గోల్కొండ సురేష్ మరియు గొల్కొండ అశోక్ గారి ఇల్లు
దక్షిణం : సి.సి. రోడ్డు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ గోదావరిఖని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

**PLOT FOR SALE**

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

**FLAT FOR SALE**

★ప్రజ్ఞాపూర్ కలీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449. NT-536

**ప్లాట్లు కొనబడును**

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886

**మద్యం (అల్కహాల్) మాన్పించబడును**

★త్రాగుడు (అల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957

**పాస్‌పోర్ట్ పోయినది**

★బుక్క సతీష్ S/o. కిషన్ ఇంటి నెం. 6-57, గ్రా॥ అడ్డబోరుతండా, రుద్రంగి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా నాయొక్క పాస్‌పోర్ట్ నెం. Y6573591 గలది. అడ్డబోరుతండా నుండి వీర్నపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర॥ సెల్: 7893297439. NTK-317478

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443-All

**CHANGE OF NAME**

★I, PADIGELA SOUJANYA, W/o. Padigela Shankar Reddy, R/o. 2-84/2, Gullapeta, Jagityal, TS. Changed after Divorced My Name as KONGARI SOUJANYA, D/o. Konagari Mohan Reddy. NT-311953

★I, MANDA DHANA LAXMI, R/o. 7-73/3, Allipur, Raikal, Jagityal, TS. Changed My Name as MANDA PADMA, W/o. Manda Laxma Reddy. NT-311953

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సుల్తానాబాద్ రూరల్: నీరుకుళ్లలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ధర్మారం: దొంగతుర్తిలో గద్దెల నుంచి సమ్మక్కను వన ప్రవేశానికి తీసుకెళ్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

# జనం నుంచి వనంలోకి

- వనదేవతలకు వీడ్కోలు
- చివరిరోజు భక్తుల బారులు
- అమ్మవార్లకు మొక్కులు
- ఎర్రగుంటపల్లి, కటికెనపల్లిలో నేడు వన ప్రవేశం

సుల్తానాబాద్‌రూరల్/కాల్వశ్రీరాంపూర్/ ధర్మారం/ఫర్టిలైజర్‌సిటీ/జూలపల్లి/ఓదెల, ఫిబ్రవరి 24: మూడు రోజులుగా వైభవంగా సాగిన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం అమ్మవార్ల వనప్రవేశంతో ముగిసింది. దారిపొడవున భక్తులు పూనకాలతో ఊగిపోయారు. అంతకుముందు భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం), చీరె, సారె, ఒడిబియ్యం, ఎదురుకోళ్లు, కొబ్బరికాయలు అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా జాతర కమిటీ సభ్యులు, అధికారులు, ఈవో ఆధ్వర్యంలో దేవతలను కోయ పూజారుల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ర్యాలీగా గుట్టపైకి తీసుకువెళ్లి వనప్రవేశం చేయించారు. సుల్తానాబాద్ మండలంలోని నీరుకుళ్ల, తొగర్రాయి, గర్రెపల్లి, నారాయణపూర్‌లో దేవతలు వనప్రవేశం చేశారు. ఇక్కడ ఈవో ముద్దసాని శంకర్, ఉత్సవ కమిటీ చైర్మన్లు నర్సయ్య, బొల్లం లక్ష్మణ్, మూల హరీశ్, శ్రీనివాస్, పీఆర్ ఏఈ సతీశ్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు ఉన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట, పెగడపల్లి అమ్మవార్ల వనప్రవేశం సందర్భంగా భక్తులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు ఉయ్యాల అశోక్, అరెల్లి రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. మీర్జంపేటలో సుమారు లక్షా 50వేల మంది, పెగడపల్లిలో 50వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ధర్మారం, దొంగతుర్తి, బొట్ల వనపర్తి, నంది మేడారం, కొత్తూరు, చామనపల్లి, నర్సింగాపూర్‌లో గద్దెల నుంచి అమ్మవార్లను తీసుకెళ్లి కోయ పూజారుల అధ్వర్యంలో వనప్రవేశం చేయించారు. ఎర్రగుంటపల్లి, కటికెనపల్లిలో ఆదివారం అమ్మవార్ల వనప్రవేశం నిర్వహిస్తామని జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గోదావరిఖని లోని జనగామ శివారు గోదావరి నది ఒడ్డున జరిగిన జాతరలో సమ్మక్క, సారలమ్మ పూజలు అందుకున్నారు. కాగా జనగామ కంకవనంలోకి సమ్మక్కను తరలించిన పూజారులు, గోదావరిఖని బీ గెస్ట్‌హౌజ్ పక్కన్న ఉన్న సమ్మక్క సారలమ్మ ఆలయానికి సారలమ్మను తరలించారు. జూలపల్లి మండలం అబ్బాపూర్‌లోని పోశమ్మ తల్లి గుట్టలు, తేలుకుంటలోని రామప్ప గుట్టల్లో వన దేవతల జాతర ముగిసింది. ఓదెల మండలం కొలనూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పడి యాభై ఏండ్లు పూర్తయిన సందర్భంగా శనివారం జాతర ఆవరణలో సంబురాలు నిర్వహించారు. భక్తులకు స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్యయాదవ్, మాజీ కుంచం మల్లయ్య, నాయకులు గట్టు యాదవ్, గాజుల శివశంకర్, మధు, గణేశ్, శ్రీకాంత్, ఉదయ్ పాల్గొన్నారు.

**రేపు హుండీ లెక్కింపు**

కోల్‌సిటీ, ఫిబ్రవరి 24: గోదావరిఖని శివారులో గోదావరి తీరాన ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన జనగామ సమ్మక్క, సారలమ్మ జాతరకు సంబంధించి హుండీ ఆదాయం లెక్కింపును సోమవారం నిర్వహిస్తున్నట్లు జాతర కార్యనిర్వహణ అధికారి శనివారం ప్రకటనలో తెలిపారు. స్థానిక బీ గెస్ట్‌హౌస్ పక్కన గల సారలమ్మ గుడి వద్ద ఉదయం 10 గంటల నుంచి బందోబస్తు మధ్య హుండీలోని కానుకలను లెక్కిస్తున్నట్లు తెలిపారు. భక్తులు సకాలంలో హాజరై లెక్కింపునకు సహకరించాలని కోరారు.

## రైతుల మృతిపై కేంద్రప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

- నల్ల జెండాలతో ఐఎఫ్‌టీయూ నిరసన

జ్యోతినగర్, ఫిబ్రవరి 24: రైతులపై కేంద్రప్రభుత్వం విచక్షణ రహితంగా కాల్పులు జరపడాన్ని ఖండిస్తున్నామని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై శనివారం ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై బీజేపీ ప్రభుత్వం కాల్పులు జరపడం దారుణమన్నారు. యువ రైతు శుభకరణ్ సింగ్‌ను కాల్చి చంపడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరేశ్, నాయకులు బుచ్చన్న, రవికుమార్, రాజేశం, వసంత్, మహేందర్, శ్రావణ్, శ్రీకాంత్, నర్సయ్య, శోభన్‌బాబు, వెంకటేశ్, రాజన్న, తిరుపతిరెడ్డి, అనిల్, సతీశ్, రాజు, కృష్ణ, మనోహర్ ఉన్నారు.

*బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి*

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 24: కేంద్రప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న రైతులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి యాకయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో రైతులకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 15 రోజులుగా ఆందోళన చేస్తున్న రైతులపై బీజేపీ ప్రభుత్వం కాల్పులు జరుపడం దారుణమని మండిపడ్డారు. ఇద్దరు యువ రైతులు చరణ్‌సింగ్, శుభకరణ్ సింగ్ తుపాకీ తూటాలకు బలయ్యారని, వందలాది మంది రైతులు తీవ్రంగా గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఎన్టీపీసీలో నిరసన తెలుపుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

## అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 24: అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆర్‌ఎఫ్‌సీఎల్ టౌన్‌షిప్‌లోని ఇంటర్నేషనల్ గెస్ట్‌హౌస్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ సేవాల్లో లంచం అడగడం తీసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం కార్మిక చట్టాలు, వరకట్న వేధింపులపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఆర్‌ఎఫ్‌సీఎల్ జీఎం ఎస్‌కే ఝా, డిప్యూటీ మేనేజర్ (లీగల్) పృథ్వీరాజ్, లీగల్ సోషల్ వలంటీర్ శంకర్, సుజాత, న్యాయవాది భూమయ్య, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

## 28న మండల పరిషత్ ఉపాధ్యక్షుడి ఎన్నిక

ఓదెల, ఫిబ్రవరి 24: ఓదెల మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఎన్నిక ఈ నెల 28న మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఎంపీటీసీలకు ఆదేశాలు జారీ చేశారు. 12మంది ఎంపీటీసీలుండగా ఒకరు మృతి చెందారు. దీంతో 11మంది ఎంపీటీసీలతో ఎన్నిక జరుగనున్నది.

## రేపే అవిశ్వాసంపై ఓటింగ్

ఓదెల, ఫిబ్రవరి 24: పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లపై మెజార్టీ డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస నోటీస్‌పై సోమవారం ఓటింగ్ జరుగనున్నది. ఇక్కడ చైర్మన్‌గా ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా మద్దెల కమల కొనసాగుతున్నారు. వీరిపై 10మంది డైరెక్టర్లు అవిశ్వాసం నోటీస్‌ను అందజేశారు. మొత్తం 13మంది డైరెక్టర్లకు గానూ గోపరపల్లి డైరెక్టర్, మాజీ సర్పంచ్ బోయిని తిరుపతియాదవ్ మృతి చెందాడు. మిగతా 12మందిలో అవిశ్వాస నోటీస్ మీద 10 మంది డైరెక్టర్లు సంతకాలు చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఓటింగ్‌ను నిర్వహించనున్నారు.

## మోడల్‌స్కూల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 24: మల్యాల మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతిలో ఖాళీ సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి2 లోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9912287417 సెల్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## కుమ్మరికుంటలో గోమాత పూజలు

జూలపల్లి, ఫిబ్రవరి 24: కుమ్మరికుంటలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోమాత పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో తరలి వచ్చి దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు బండవరం రామానుజం, నాయకులు ఈర్ల స్వామి, ఆవుల శ్రీనివాస్, తమ్మడవేని మధు, దిడ్డి శంకరయ్య, తుమ్మ నర్సింగం, మంద మల్లేశం పాల్గొన్నారు.

## 22 ఏండ్లకే 11 సార్లు రక్తదానం

కోల్‌సిటీ, ఫిబ్రవరి 24: గోదావరిఖనికి చెందిన దేవి రోహిత్ 22 ఏండ్లకే 11సార్లు రక్తదానం చేసి శభాష్ అనిపించుకుంటున్నాడు. శనివారం పాలకుర్తి మండలం కన్నాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారని తెలిసి వెంటనే అక్కడకు వెళ్లి రక్తదానం చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. చిన్న వయసులోనే 11 సార్లు రక్తదానం చేసిన రోహిత్‌ను తల్లిదండ్రులు స్రవంతి-లక్ష్మీనర్సయ్య, పలు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు అభినందించారు.

## పంటల పరిశీలన

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 24: తొగర్రాయి, మంచరామి గ్రామాల్లో శనివారం ఏఈవో ప్రశాంత్ వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, వరి, మొక్కజొన్నలో తెగుళ్లు, కీటకాల నివారణ పద్ధతులను రైతులకు వివరించారు.

## అన్నా చెల్లెలకు ఎన్ఆర్ఐ ఆర్థిక సాయం

ధర్మారం,ఫిబ్రవరి24: చింతలపల్లికి చెందిన అనాథలైన అన్నా చెల్లెలు కర్రావుల రాజు, దివ్యకు కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం అందజేశారు. దామోదర్ తరపున రూ.రూ.5వేలను ఫౌండేషన్ సభ్యులు శనివారం బాధితులకు అందజేశారు.

## ప్రభుత్వ విద్యార్థినులకు ఉపకార వేతనాలు

ధర్మారం, ఫిబ్రవరి 24: ధర్మారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థినులకు మల్‌బార్ జ్యువెలర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలను ప్రకటించారు. అనాథలు, తల్లి లేదా తండ్రి మరణించిన, ఆర్థికంగా లేని 21 మంది ఇంటర్ ఫస్టియర్, ముగ్గురు సెకండియర్ విద్యార్థినులను ఉపకార వేతనాల కోసం ఎంపిక చేశారు. బాలికల స్థితిని బట్టి కొంత మందికి రూ.8వేల చొప్పున, మరికొంత మందికి రూ.10 వేల స్కాలర్ షిప్ కోసం ఎంపిక చేసి రూ.1,96,000 సొమ్మును అందజేశారు. ట్రస్ట్ అధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (మహిళ సాధికారిత)లో భాగంగా శనివారం ఆ కళాశాలలో ప్రిన్సిపాల్ దురిశెట్టి అనంత రామక్రిష్ణ సమక్షంలో స్కాలర్‌షిప్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ విక్రమ్, క్రిష్ణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులైన విద్యార్థినులతో కళాశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణ, మల్‌బార్ ట్రస్ట్ సభ్యులు

## ఆర్జీ-1 సంక్షేమ అధికారులతో సమీక్ష

గోదావరిఖని, ఫిబ్రవరి 24: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని సంక్షేమాధికారులతో పర్సనల్ ఏజీఎం సీహెచ్ లక్ష్మీనారాయణ సమీక్షించారు. వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో పని చేస్తూ విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగుల గురించి పర్సనల్ ఫైల్స్, డిజిటలైజేషన్, సీఎంపీఎఫ్ నామినేషన్లు, పెండింగ్ కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై అన్ని గనుల సంక్షేమాధికారులతో చర్చించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబంధిత సమస్యలు, ట్రాన్స్‌ఫర్ విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు కౌన్సెలింగ్ వివరాలు, కారుణ్య నియామకాలు, క్వార్టర్ అలాట్‌మెంట్, కోర్టు కేసుల వివరాలు, బదిలీలకు సంబంధించి చర్చించారు. సమావేశంలో డిప్యూటీ పీఎం నరేన్ చక్రవర్తి, సీనియర్ పీవోలు సారంగపాణి, శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, గణేశ్, రవీందర్, ఫిరోజ్ ఖాన్, సంక్షేమాధికారి ఇక్బాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిస్తున్న పర్సనల్ ఏజీఎం లక్ష్మీనారాయణ

## స్వీప్ సమీక్షా సమావేశం

జ్యోతినగర్, ఫిబ్రవరి 24: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రామగుండం నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెంచడానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ శనివారం ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో బీఎల్‌వో, సూపర్‌వైజర్లకు డిగ్రీ, పీజీ, మెడికల్, ఇంజినీరింగ్ ప్రిన్సిపాళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వీప్ యాక్షన్ ప్లాన్ గురించి చర్చించారు. మార్చిలో చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాల్లో పాఠశాలలు, కళాశాలలో మాక్ ఎన్నికలు, మహిళా వ్యాపారులు, ఓటర్లతో మెహందీ, రంగోళీ పోటీలు, ఓటరు పోలింగ్ శాతం పెంపు కోసం బూత్ అవేర్‌నెస్ గ్రూప్ సమావేశం, 5కే రన్, తదితర స్వీప్ కార్యక్రమాల తేదీల ఖరారుతో విధి విధానాలను వివరించారు. ఇక్కడ రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, రామగుండం, అంతర్గాం తహసీల్దార్లు కుమారస్వామి, రామోహ్మన్, అంతర్గాం, పాలకుర్తి ఎంపీడీవోలు అలీమ్, శశికళ, డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి, విజయ్ ఉన్నారు.

## బీజేపీ సీనియర్ నాయకుడు రాజారాం సింగ్ మృతి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 24: పెద్దపల్లి పట్టణానికి చెందిన ఠాకూర్ రాజారాం సింగ్ (54) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో మృతి చెందాడు. రాజారాం సింగ్ చిన్ననాటి నుంచి ఆర్ఎస్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేస్తూ, కరసేవకు వెళ్లారు. రెండు పర్యాయాలు బీజేపీ పట్టణాధ్యక్షుడిగా పని చేశారు. 1999 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు కృషి చేశారు. రాజారాం సింగ్ మృతిపై బీజేపీ నాయకులు పిన్నింటి రాజు, రాజం కొమురయ్య, జంగ చక్రధర్‌రెడ్డి, పల్లె సదానందం, అక్కెపల్లి క్రాంతికుమార్, పర్స సమ్మయ్య, రాపర్తి గోపి, బెజ్జంకి నరేశ్, దిలీప్, రాజశేఖర్, రాజవీరు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

రాజారాం సింగ్ (ఫైల్)

## వేంకటేశ్వర ఆలయంలో చోరీ

ధర్మారం, ఫిబ్రవరి 24: దొంగతుర్తిలోని లక్ష్మీ గోదాదేవీ సమేత వేంకటేశ్వర ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి దుండగులు రెండు హుండీలను అపహరించారు. ఎస్ఐ సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ సముద్రాల అశోక్‌రావు వివరాల ప్రకారం... గ్రామంలో కొత్తగా నిర్మించిన వేంకటేశ్వర ఆలయంలో ఈనెల 19న మూలవిరాట్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. కాగా ఐదు రోజుల వ్యవధిలోనే ఆలయంలో చోరీ జరగడం గమనార్హం. శుక్రవారం రాత్రి దొంగలు ఆలయ తాళాలను పగుల గొట్టి గర్భగుడిలోని రెండు హుండీలను ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న సీఐ హరికృష్ణ ఎస్ఐ సత్యనారాయణ ఘటనా స్థలానికి వెళ్లి డాగ్ స్క్వాడ్‌తో వివరాలు సేకరించారు. క్లూస్ టీం సభ్యులు ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. హుండీలో సుమారు రూ.20 వేలు నగదు ఉండగా, స్టీల్ హుండీల బాక్స్‌ల విలువ రూ.15 వేలు ఉంటుంది. వాచ్‌మెన్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. కాగా, ఆలయ మండపం బయట కాకి మరణించి ఉన్నది. దొంగలే దీనిని బలి ఇచ్చి ఉంటారని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

## 3న పల్స్ పోలియో

- అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ

పెద్దపల్లి, ఫిబ్రవరి 24: పిల్లల నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పల్స్‌పోలియో కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. మార్చి 3 నుంచి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలో ఐదేండ్ల లోపు వయస్సు పిల్లలు 62,700 ఉన్నారని వీరందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బస్టాం డ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడలి ప్రాంతాల్లో, మొత్తం 400 పోలియో బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీవో మధుమోహన్, డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్, డీసీహెచ్‌వో రమాకాంత్, సంక్షేమ జిల్లా అధికారి రౌఫ్‌ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కృపాబాయి, డీపీవో, మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్, వేణుమాధవ్, అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 24: గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు శనివారం సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే స్పందించి 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలిపితే, డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. ఇక్కడ హెడ్ కానిస్టేబుల్